# చిలిపి వెన్నెల



రాత్రి తొమ్మిదిన్నర దాటింది.

శీతాకాలపు పొద్దు ఉన్నకొద్దీ చలి నీ ఒంటరితనాన్నీ పెంచుతోంది. హిమాయత్‌నగర్ బస్టాండ్‌లో నిలబడి ఉంది సునంద.

కొద్దిగా స్లోగా వెళుతున్న మారుతీకారు సడన్‌గా ఆగడంతో అటు చూసింది తర్వాత కారుకి దగ్గరగా నడిచింది.

"ఏమిటి ఈ సమయంలో ఇక్కడ!?'

డ్రైవింగ్ సీట్లోని వ్యక్తి తల బయటికి పెట్టి చూస్తూ అడిగేడు.

సునంద సన్నగా నవ్వి చెప్పింది.

"నా డ్యూటీ సంగతి మీకు తెలుసుగా, ఓ పొలిటికల్ లీడర్ దగ్గరనుంచి వస్తున్నాను. ఆటో దొరకలేదు. బస్‌కోసం వెయిట్ చేస్తున్నాను"

"రండి నేను డ్రాప్ చేస్తాను" ఫ్రంట్ డోర్ తెరచి అన్నాడతను.

సునంద కారెక్కి అతని పక్క సీట్లో కూర్చుంది. అంతదాకా చలిలో నిలబడిన ఆమెకి ఎయిర్ కండిషన్డు కార్లో స్టీరియో వింటూ కూర్చోవడం హాయిగా ఉంది.

"ఏమిటి విశేషాలు?" కారు స్టార్ట్ చేస్తూ అడిగాడతను.

"మామూలే. మీరెక్కడి నుంచి?" అడిగింది సునంద.

పనుండి నారాయణగూడా వెళ్లాను. కొద్దిగా లేటయింది"

ఇప్పుడు ఇంటికి వెళ్లి ఏమైనా చెయ్యాలా?'

ఆ ప్రశ్నకి సునందకేసి కొద్దిగా ఆశ్చర్యంగా చూశాడతను.

"కంగారు పడకండి. నేను మీకేమీ పని చెప్పను. కొన్ని ప్రశ్నలడుగుతాను అంతే"

"ఇంటర్వ్యూనా?" అడిగాడతను.

"కాదు. కానీ సరదాగా కాలక్షేపానికి కొన్ని" అందామె నవ్వుతూ.

"ఇప్పుడు నేను మీ ఇంటికి రావలసి ఉంటుందా?"

"అవసరంలేదు. ఇలా వెళుతూ దారిలోనే అడుగుతాను. అభ్యంతరమా?"

దమయంతీ చౌదరి

''లేదు అడగండి'' రోడ్డుకేసి దృష్టిని సారిస్తూ అన్నాడతను.

కారు మందంగా సాగిపోతూ ఉంది.

''ఇప్పుడు ఇంటికి వెళ్లి ఏం చేస్తారు?''

అతనోసారి చేతి వాచికేసి చూసుకుని చెప్పాడు. అన్నం తిని పడుకుంటాను.

''ఎవరు వడ్డిస్తారు మీకు?''

''నో బడీ.. టేబుల్ మీద అన్నీ సిద్ధంగా ఉంటాయి. నేనే పెట్టుకుని తింటాను''

"ఆఖరి ముద్దతిన్న తర్వాత ఏం చేస్తారు?''

''మంచి నీళ్లు తాగుతాను'' నవ్వేడు.

''ఊ.. '' అంది సునంద.

వాష్ బేసిన్‌లో చెయ్యి కడుక్కుని వక్కపొడి నముల్తూ మేడ.మీదికి దారితీస్తాను''

''ఆ తర్వాత?''

''బట్టలు విప్పేసి.. అతనో అరక్షణం ఆగి ఆమె మొహంకేసి చూసి తిరిగి చెప్పాడు.

''ఐ మీన్ బట్టలు మార్చుకుని లుంగీ కట్టుకుంటాను''

''విడిచిన బట్టలవేం చేస్తారు?''

నమిలి మింగుతాను మనసులో అనుకుని నవ్వుకున్నాడతను.

''కదిలే బట్టల స్టాండుకి తగిలించి బూట్లు కూడా విప్పి దాన్లో పెట్టి మొత్తం స్టాండుని గది బయట లాబీలోకి తోసేస్తాను బాలూ తీసుకోవడానికి వీలుగా...''

''బాలూ ఎవరు?''

''పని కుర్రాడు. అతను కేవలం నా పనులు మాత్రమే అటెండ్ అవుతాడు. నాకు కావల్సినవి అందించడానికీ అవసరమైనవి బజారునుంచి తేవడానికి స్టాండులో ఉన్న బట్టలు ఉదయం నేను లేచేసరికి ఐరన్ చేసి బూట్లు పాలిష్ చేసి రెడీగా ఉంచుతాడు''

''ఇప్పుడు మీరు లుంగీ బనియన్ మీద ఉన్నారన్న మాట...''

''కాదు అవే నా ఒంటిమీద ఉన్నాయి'' చెప్పాడతను.

''కరెక్ట్ తర్వాతేం చేస్తారు?''

"బనీను కూడా సగం విప్పేస్తాను"నవ్వుతూనే అన్నాడతను.

"సగం బనియనా?"

"అవును చేతులు రెండూ బయటికి తీసి తలకి మాత్రం తగిలించి ఉంచి కుర్చీలో కూలబడతాను ఏదైనా చదవడానికి?"

"ఏం చదువుతారు?"

"చేతికి దొరికింది ఏదైనా సరే లైట్ రీడింగ్ అన్నమాట. ఎక్కువ ఆలోచించే అవసరం లేని మేటర్ ఉదాహరణకి నిన్న రాత్రి రైల్వే టైంటేబుల్ చదివాను. కాశ్మీర్ వెళ్లే అన్ని రైళ్ల గురించీ.."

"కాశ్మీర్‌కి ఏ రైలూ డైరెక్ట్‌గా వెళ్లదు" చెప్పింది సునంద వెంటనే.

అఫ్‌కోర్సు అది తెలుసుకునే లోగా నాకు నిద్ర ముంచుకొచ్చేస్తుంది. ఒక్కోసారి టెలిఫోన్ డైరెక్టరీ తీసి చదువుతాను. ఒక్కో అక్షరంతో మొదలయ్యే అన్ని పేర్లూ నెంబర్లు లేదా వ్యాపార ప్రకటనలు అమ్మకాల ప్రకటనలు, మెట్రిమోనియల్ కాలమ్స్ ఇంకా మ్యాప్ పేపర్స్ ఎట్సెట్రా''

''అలా ఎంత సేపు చదువుతారు?''

ఉన్నట్టుండి గట్టిగా నవ్వసాగేడతను.

''ఎందుకు నవ్వుతారు?'' సునంద ఆశ్చర్యంగా అడిగింది.

మీ ప్రశ్నలు నా గురించి నేను తెలుసుకునేవిగా ఉన్నాయి. వెల్, నాకు బాగా చలిగా అనిపించేంతవరకూ లేదూ నిద్రలో కునికిపాట్లు పడేవరకూ''

''బాగుంది చలికాలంలో ఇలా మరి వేసవి కాలంలో?'' అడిగింది.

"అప్పుడు పద్ధతి మారుతుంది."

"ఏం చేస్తారు?"

"ఆరుబయట డాబామీద గోడానుకుని కాళ్లమీద గొంతుక్కూర్చుని ఆకాశంకేసి చూస్తూ ఉంటాను."

"అలా ఎంతసేపు?"

"కాళ్లు తిమ్మిరెక్కే వరకూ. ఆ తర్వాత పడుకుంటాను"

"అప్పుడేం జరుగుతుంది?"

"ఏమీలేదు"

"కాళ్ల దగ్గర మంచంమీద ముడుచుకుని పడుకున్న పింకీ నా కాళ్లు దానికి తగలగానే మంచందిగి నేను కూర్చునే కుర్చీలో పర్దుకుని పడుకుంటుంది."

"పింకీ అంటే?"

"బొచ్చుకుక్కపిల్ల.. తెల్లని జులుతో బొద్దుగా ముద్దొస్తూ ఉంటుంది."

"అప్పుడు మీరేం చేస్తారు?"

"ఏదో ఒకటి ఆలోచిస్తూ కదలకుండా మంచం మీద అలాగే పడుకుంటాను."

''ఏం ఆలోచిస్తారు?''

"ఏదో ఒకటి మనసుని ప్రశాంతంగా ఉంచగలిగే విషయం. లేదా కిటికీలోంచి శూన్యంలోకి చూస్తూ ఉండిపోతాను. సడన్‌గా లైట్ తీసేసి నిద్రలోకి జారుకుంటాను."

"మీరు నిద్ర పోయేటప్పుడు ఏ పొజిషన్‌లో పడుకుంటారు?"

"వెల్లకిలా ఫ్రీగా పడుకుంటాను."

''అప్పుడు మీ చేతులు ఏ పొజిషన్‌లో ఉంటాయి?''


''ఒకటి నా గుండెలమీద లేదా రెండు చేతులూ తలమీదుగా వెనక్కి దిండుపైన పెట్టి పడుకుంటాను''

''వెంటనే నిద్ర పట్టేస్తుందా?''

''లేదు. ఆలోచిస్తూ పడుకుంటాను''

''దేని గురించి?''


''చుక్కల మధ్య చంద్రుడి గురించి''






"అంటే?"
"రాత్రుళ్ళ అందమైనదీ ఆహ్లాదకరమైనదీ వెన్నెలకదా అందుకే వెన్నెల గురించి ఆలోచి స్తూ పడుకుంటాను"
"ఆ తర్వాత మీకెంత సేపటికి నిద్రపడు తుంది?"
"నాకే తెలీదు. కళ్ళువిప్పి చూస్తే తెల్లారిపో తుంది. ఒక్కోసారి అలా ఆలోచిస్తూ ఒక్కసా రిగా కళ్ళుతెరిస్తే ఇంకా చీకటిగానే ఉంటుంది. లైటువేసి చూస్తే పది నిమిషాలకన్నా ఎక్కువ గడవదు"

"అటువంటప్పుడు మీరేం చేస్తారు?"
నిద్ర పట్టడంలేదని బాధపడుతూ కూర్చో కుండా నా రైటింగ్ టేబిల్ ముందు కూర్చుం టాను. క్షణంలో తెల్లారిపోతుంది."
"అప్పుడు అలసటగా అనిపించదా?"
"లేదు. అప్పటివరకూ మనసుని తొలిచిన ఆలోచనలన్నీ అక్షర రూపంలో కాగితంమీద పడటంతో ఒక్కసారిగా ఎంతో రిలాక్స్‌గా ఉం టుంది. అప్పుడు నిద్ర ముంచుకొస్తుంది"
"అలా ఎంతసేపు పడుకుంటారు?"
"ఆ రోజంతా పడుకునే ఉండిపోతాను"
"మిమ్మల్ని ఎవరూ డిస్టర్బ్ చెయ్యరా?"
"బాలూ. నా విషయం బాగా తెలుసు. తెలివిగా ప్రవర్తిస్తాడు"
"మరి మీ భార్య?"
'ఇప్పటివరకూ నేను చెప్పినదంతా ఆవిడ లేనప్పటి సంగతి" అన్నాడతను.
"అంటే?"
"అప్పుడప్పుడూ ఆవిడ పుట్టింటికి వెళు తూ ఉంటుంది కొన్నాళ్లపాటు"
"మీ మీద అలిగా?"
"ఆ విషయం మీరు ఆమెనే అడిగితే బాగుం టుంది" కారు రాజ్ భవన్ రోడ్డుమీదుగా పోని స్తూ అన్నాడతను.
"మీ భార్య మీ ఇంట్లోనే ఉన్నప్పుడు?" అడిగింది సునంద.
"అప్పుడు ఇంతవరకూ మీరడిగిన ఈ ప్రశ్నలూ నా సమాధానాలూ ఏవీ ఉండవు. భోజనం చేసి పడుకునే కార్యక్రమం ఒక్కటే ఉంటుంది" నవ్వుతూ అన్నాడతను.
సునంద కూడా నవ్వింది.
"సోమాజిగూడలో ఓ చోట కారు ఆపు తూ అడిగేడతను అయినా ఏమిటీ పిచ్చి ప్రశ్న లు?"




"నిజం చెప్పనా?" కారు దిగుతూ అడిగిం ది.
స్టీరియో ఆపుచేసి ఆమె కేసి చూశాడత ను.
ఆరుబయట కురుస్తున్న వెన్నెల్లో తడు స్తూ నిలబడి ఉంది సునంద.
"ఆడపిల్లని కదా, దారి పొడుగునా మీరు నాకేసి దొంగ చూపులు చూడకుండా మిమ్మ ల్ని ఎంగేజ్ చెయ్యడానికే ఈ తతంగమంతా"
వెన్నెలని తలదన్నే విధంగా నవ్వుతున్న సు నందకేసి ఓసారి చూసి కారుని ముందుకి పోని చ్చాడతను 'అల్లరి పిల్ల' అనుకుంటూ.
సందు మొదట్లో సునంద భర్త ఆమె కేసి ఎదురుచూస్తూ నించున్నాడు. సునంద కారు దిగడం చూసి దగ్గరగా నడిచేడు.
"ఎవరాయన?"
చెప్పింది సునంద. అప్పటివరకూ అతన్ని తను అడిగిన ప్రశ్నల గురించీ వాటికి అతను చెప్పిన సమాధానాల గురించీ కూడా చెప్పింది. అంతా విని ఆమె భర్త గట్టిగా నవ్వేడు.
"ఆయన్ని అడగడానికి అంతకంటే మంచి ప్రశ్నలు దొరకలేదా నీకు?" అన్నాడు.
"అంటే మీరనేది ఆయన రాసే సీరియ ల్స్ గురించి అడగలేదనేగా? వాటిని రేపెలా గూ పత్రికల్లో చదువుతాం సినిమాలు చూస్తాం కదా అందుకే.."
"నువ్వు తోచనప్పుడు తోచని పనులు చే స్తావని నాకు తెలుసు" అన్నాడు సునంద భర్త సునందతో.
ఆమె నవ్వింది. అతని పక్కనే ఇంటికేసి నడుస్తూ అంది.
"నా కెరీర్‌లో స్పెషల్ ఇంటర్వ్యూ ఇదొక్కటే. అది సరేగానీ పడుకోబోయే ముం దు మీరేం చేస్తారు?"
"ఏం చేస్తానో చెబుతాను ఇంటికి పద" సునంద నడుం చుట్టూ చెయ్యివేసి అన్నాడామె భర్త చిలిపిగా.

రుచికరమైన 19
రకాలలో లభ్యం
కాగలవు.


ఇంట్లో తయారు చేసినట్లు రుచి. తయారుచేసుకునే శ్రమే లేదు.